నేటి బాలలకు

# నీతి కథలు



మీగడ వీరభద్రస్వామి

# నేటి బాలలకు నీతి కథలు

– మీగడ వీరభద్రస్వామి

సర్వహక్కులు © Author

ప్రథమ ముద్రణ : 9.01.2018

ముఖచిత్రం & డి.టి.పి.: పులవర్తి అనూరాధ, తణుకు,
సెల్:9959001357

ప్రింటింగ్ :
రావెళ్ల ఆఫ్‌సెట్ ప్రింటర్స్, గవర్నర్‌పేట, విజయవాడ.

ప్రకాశకులు :
శైలి ప్రచురణలు
30-2-3, G3
Uppuloori Veeranna Enclave,
Vadalivari Street,
**Tanuku - 534211**
**Cell: 9885 045360**

NOTICE

The copyright of this book as will as well as all matter lie with the publishers. No person shall copy the name of the book, its title Design, matter and illustrations in any form and in any language, totally or partially. Any person doing so shall face legal action and will be responsible for damages.

- Publishers

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | తల్లిప్రేమ | 11 |
| 2. | గుణపాఠం | 12 |
| 3. | సరైన వారసుడు | 13 |
| 4. | పాపం పండిన రోజు | 14 |
| 5. | కష్టాల్లో స్నేహితులు | 15 |
| 6. | అపకారికి ఉపకారం | 16 |
| 7. | పిసినారి పాపయ్య | 18 |
| 8. | జాతి బేధం వీడి... | 19 |
| 9. | అక్షర లక్షలు | 20 |
| 10. | ఏదిగొప్ప? | 21 |
| 11. | అంధ విశ్వాసం | 22 |
| 12. | అల్పబుద్ధివానికధికారం | 23 |
| 13. | పాపం పండినవేళ... | 24 |
| 14. | అసూయ – అనర్థం | 25 |
| 15. | ఆరోగ్యం | 26 |
| 16. | ఏదైనా సాధ్యమే | 27 |
| 17. | మాయని మచ్చ | 28 |
| 18. | జూదం... ప్రమాదకరం... | 29 |
| 19. | తరాలు మారాయి | 30 |
| 20. | తల్లి మనసు | 31 |
| 21. | దుంపలబడి! | 32 |
| 22. | ప్రజా సేవకుడు | 33 |
| 23. | నూతిలో కప్పలు | 34 |
| 24. | 'అత్యాశ' | 35 |
| 25. | బలవంతమైన సర్పము | 36 |
| 26. | గొర్రెపోతు గాంభీర్యం | 37 |
| 27. | ఎవరుగొప్ప? | 38 |
| 28. | గుండె ధైర్యం | 39 |
| 29. | కులము... ఆకలిగుణము... | 40 |
| 30. | ఇంటిదొంగ – ఈశ్వరుడు | 41 |
| 31. | గెలుపుమలుపు | 42 |
| 32. | చిరుత – దూడ | 43 |
| 33. | తండ్రికితగ్గ కొడుకులు | 44 |
| 34. | బుద్ధిబలం | 45 |
| 35. | సూర్యకిరణాల మేలు | 46 |
| 36. | నిజమైన అందం | 47 |
| 37. | కుక్కేకదా అని... | 48 |
| 38. | ఏ దేశమేగినా! | 50 |
| 39. | మేకపోతు గెడ్డం | 51 |
| 40. | పరోపకారం | 52 |
| 41. | కుక్కబుద్ధి | 53 |
| 42. | గుణపాఠం – 2 | 54 |
| 43. | గుణపాఠం – 3 | 55 |
| 44. | గుణపాఠం – 4 | 56 |
| 45. | గుణపాఠం – 5 | 57 |
| 46. | జాతి ఐక్యతం | 58 |
| 47. | టక్కరి నక్క | 59 |
| 48. | తెలుసుకున్న తప్పు | 60 |
| 49. | తుమ్మల తిమ్మయ్య | 62 |
| 50. | స్నేహ ఫలితం | 65 |
| 51. | లోకజ్ఞానం | 67 |
| 52. | సకల సమాజ సహజీవనం | 68 |
| 53. | స్వచ్ఛభారత్ | 69 |
| 54. | జాతి గౌరవం | 70 |
| 55. | తల్లి తెగింపు | 71 |

# అపకారికి ఉపకారం

గోదావరి నదికి కుడి ఎడమలుగా ఉన్న పాపికొండలపై దట్టమైన అడవులు ఉండేవి. కుడివైపు వున్న కొండల అడవుల్లో ఒక మగ పులి ఉండేది. ఒంటరిగా ఉండే ఆ పులికి మంచి సలహాలిచ్చే బంధుమిత్రులే లేకపోవడం వల్ల అనాలోచితంగా అవసరమున్నా లేకపోయినా అమాయక జంతువులను చంపుతుండేది. అంతేకాదు సాధ్యమయినన్ని ఎక్కువ జంతువులను చంపి చరిత్ర సృష్టించాలన్న దుర్బుద్ధితో ఉండేది. ఇక ఎడమవైపు ఉన్న కొండల అడవుల్లో ఒక ఆడపులి ఉండేది. అది కూడా ఒంటరిది కావడంతో మంచి మంచి సూచనలిచ్చే స్నేహితులు, లేకపోవడంతో చెడ్డ ఆలోచనలతో ఉండేది. దొరికిన చిన్నా చితకా జంతువులను చంపేస్తూ ఆనందపడుతుండేది. ఎన్ని ఎక్కువ జంతువులను చంపితే అంతగొప్ప అన్న తప్పుడు అభిప్రాయంతో ఉండేది. ఒక సంవత్సరం వేసవికాలం చాలా తీవ్రమైన ఎండలతో



నదిని, అడవులని మాడ్చి మసిచేసింది. గుక్కెడునీటికై నదిలో ఒక మూలనున్న చిన్న గుంత దగ్గరకు అన్ని జంతువులూ పోవలసివచ్చేది. అయితే పులులు భయంవల్ల ఏ జంతువూ ఒంటరిగా పోయేదికాదు. అనుకోకుండా ఒకరోజు ఆడపులి, మగపులి ఆ గుంత దగ్గరకు నీరు త్రాగడానికి వచ్చాయి. వాటి మధ్య స్నేహం కుదరలేదు సరికదా నేను గొప్పంటే నేను గొప్పని వాదులాడుకున్నాయి. చివరికి భీకర యుద్ధం చేశాయి. సుమారు మూడు రోజులపాటు యుద్ధము చేశాయి. కాకులు, గ్రద్దలు ఇచ్చిన సమాచారంతో నదికి రెండువైపులా ఉన్న అడవుల్లోని అన్ని జంతువులూ, పక్షులూ పులుల యుద్ధం చూడటానికి గుమిగూడాయి. పెద్దపులులు ఐక్యతమాని దెబ్బలాడుకోవడంతో జంతువులకు, పక్షులకు పులులంటే భయంపోయి, వాటి

# అంధ విశ్వాసం

పూర్వం నలందరాజ్యాన్ని సర్వసమర్ధుడు అనే రాజు పరిపాలిస్తుండేవాడు. ప్రపంచంలోని రాజ్యాలను జయించి తన రాజ్యంలో కలుపుకోవాలనే కోరిక సర్వసమర్ధుడుకుండేది. కోరికయితే కోటలు దాటేది గానీ చేతల్లో ఓ చిన్న దేశాన్ని కూడా అతడు జయించుకోలేక పోతుండేవాడు. చిన్నాచితకా దేశాలు కూడా నలంద మీదకే దండయాత్రలు చేసి సర్వసమర్ధుడ్ని ఓడించేవి. విధిలేక రాజీపడి అవమానభారంతో కృంగిపోయేవాడు సర్వసమర్ధుడు. ఒకరోజు మహామంత్రితో ఏకాంతంగా సమావేశమై, "మహామంత్రీ, నేను సర్వసమర్ధుడ్ని, తమరు నాతో సరి సమానసమర్ధులు... మన సేనాధిపతి మహావీరుడు, మన సైన్యం అత్యంత యుద్ధ నైపుణ్యత గలది. ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యం మనది, అయినా మనం ఓడిపోవడమేంటి' అని తన సందేహాన్ని వ్యక్తం చేశాడు సర్వసమర్ధుడు.



"మహారాజా! మన సైన్యాధిపతైన, మీ బావమరిది మూఢత్వం వల్లే ఇంత అనర్థం జరుగుతోంది. ఆ విషయాన్ని మీతో చెప్పడానికి ఎవరూ సాహసించడం లేదు ప్రభూ!" అని విన్నవించాడు మహామంత్రి. "ఏమి జరుగుతోంది!" అని ఆశ్చర్యంగా అడిగాడు రాజు. "మన సేనాధిపతికి మూఢ విశ్వాసాలెక్కువ. చీకటంటే అతనికి అసహ్యం. చీకటి 'శని'కి ప్రతిరూపం అంటుంటాడు. అందుకే రాత్రివేళలో సైన్యం తమతమ ఆయుధాలను, ఆయుధాగారంలో పడేసి, విశ్రాంతి గదుల్లో దైవప్రార్థనలు చేసుకుంటూ శక్తిని పెంచుకోవాలని సూచనలు ఇస్తుంటాడు. ఈ బలహీనత వేగుల ద్వారా తెలుసుకున్న ఇరుగుపొరుగు దేశాధినేతలు మనపై రాత్రివేళల్లో దాడిచేసి మనల్ని జయించి, కప్పంగా డబ్బులు గుంజుకుపోతున్నారు. "మరి పగటివేళ!" అన్నాడు రాజు ఆశ్చర్యంగా. పగటివేళ రాహుకాలాలు, దుర్ముహూర్తాలు, వర్జాలు అంటూ మీనమేషాలు లెక్కిస్తూ కాలం వృధా చేస్తుంటాడు. ఆ విషయాలను గమనించి శత్రుదేశాలు జాగ్రత్త పడుతున్నాయి" అన్నాడు మహామంత్రి. విశ్వాసం అవసరమే కాని అంధవిశ్వాసం మంచిది కాదని రాజుకు అప్పుడు అర్థమయ్యింది. వెంటనే సైన్యాధిపతి పదవినుండి తన బావమరిది తప్పించి వేరొక సమర్ధుడకు ఆ పదవి ఇచ్చాడు. అంతేకాదు తన బావమరిదికి మూఢ విశ్వాసాలను వదిలించడానికి మానసిక వైద్యునివద్దకు తీసుకొని పోయాడు రాజు.

# గొర్రెపోతు గాంభీర్యం

ప్రేమపురం గ్రామం నుండి దారితప్పి ఒక గొర్రెపోతు అడవిలోకి పోయింది. అడవిలో ఎన్నడూ చూడని కొత్త జంతువు కనిపించేసరికి, అడవి జంతువులు ఆశ్చర్యపోయాయి. వాడిగా మొనదేలిన కొమ్ములు, అందమైన కళ్ళు, వత్తుగా వుండే వెంట్రుకలు, చూడముచ్చటగా ఉండే రూపం, చలాకీతనం, పరుగు, అరుపు అన్నీ వింతగా అనిపించి, ఆ గొర్రెపోతును ఆ అడవి మృగరాజు



సింహం వద్దకు తీసుకొనిపోయాయి. ఆ అడవి జంతువులు; కుక్కలు, నక్కలు, కోళ్లు, గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు, గాడిదలు, గుర్రాలు, పిల్లులు లాంటి పెంపుడు జంతువులతో తప్ప అడవి జంతువులతో పరిచయం లేని ఆ గొర్రెపోతుకి పులి, సింహం, తోడేలు వంటి జంతువులంటే భయమే లేకుండా పోయింది. 'నన్ను చూసి కూడా భయపడలేదంటే ఇది ఖచ్చితంగా నాకన్నా బలమైన జంతువై ఉంటుంది. ఎలాగైనా దీన్ని చంపి నాకు పోటీలేకుండా చేసుకోవాలి అని మృగరాజు ఆలోచించింది. "మిత్రమా! సరదాగా నాతో యుద్ధం చేస్తావా!" అని అడిగింది. గొర్రెపోతు పందెంలో బాగా ఆరితేరిపోయి, ఎన్నో విజయాలు సాధించిన ఆ గొర్రెపోతుకి వెంట్రుకలు తప్ప, కొమ్ములు లేని సింహాన్ని చూసేసరికి 'దీన్ని ఓడించడం చాలా సులభం' అని మనసులో అనుకుంటూ 'నేను సిద్ధమే' అని ధైర్యంగా అనేసింది. గొర్రె ధైర్యానికి జంతువులన్నీ ఆశ్చర్యపోయాయి. పోరాడుతున్నది మృగరాజు, అత్యంత బలమైన క్రూరమృగం అని తెలియదు కాబట్టి గొర్రెపోతు నిర్భయంగా, సింహాలతో పోరాడింది. పోటీలలో పోరాట మెలకువలు ఎన్నో నేర్చుకున్న గొర్రెపోతుకు సింహాన్ని ఓడించడం పెద్ద కష్టం కాలేదు. సింహం ఓడిపోయి పారిపోయింది. అడవి జంతువులు గొర్రెపోతుని మృగరాజుగా ప్రకటించాయి. అనుకోని అదృష్టానికి గొర్రెపోతు సంతోషించింది.

# కుక్కే కదా అని...

సింగరాయిదిబ్బ చుట్టుప్రక్కలున్న చిన్న చిన్న ఊళ్లలో ఉన్న కుక్కలన్నీ వారానికొకసారి సింగరాయి దిబ్బ మీద సమావేశమై అడుతూ, పాడుతూ కాలం గడుపుతుండేవి. ఆ ప్రాంతంలో ఉత్తర నగరం అనే పట్టణముండేది. ఆ పట్టణంలో ఒక సర్కస్ కంపెనీ ఉండేది. ఆ సర్కస్ కంపెనీలో ఉత్తమకుమార్ అనే సింహం ఉండేది. ఆ సింహానికి సర్కస్ కంపెనీలో పనిచేయడం బోర్‌కొట్టి సమయం చూసుకొని సర్కస్ కంపెనీ నుండి తప్పించుకొని పారిపోయింది. మనుషులకి కనిపిస్తే బ్రతకడం కష్టమని దూరంగా సింగరాయి దిబ్బమీదకి పోయింది. సరిగ్గా అదేరోజు కుక్కల సమావేశం జరిగిందక్కడ.

కుక్కలు సింహాన్ని చూసి భయపడ్డాయి.

“అన్నా... గిది సింగమే... నే సర్కస్‌లో చూశానే” అంది ఒక కుక్క. కుక్కల నాయకుడు గ్రామ సింహాలతో...

“అవునే గైనా మనమట్లా భయపడరాదే... ధైర్యంగా ఉండండే నేను డీల్ చేసి దాన్ని పారిపోయేటట్లు చేస్తా” అంది కుక్కల నేత గ్రామ సింహం.

“హేయ్... నువ్వు ఎవరు ఎందుకిక్కడికొచ్చావ్... అని గర్జించింది ఉత్తరకుమార్‌ని చూసి గ్రామసింహం. ‘నన్ను సింగమంటారే... నేను గదా... అడవికి రాజుని’ అని అంది సింహం ఉత్తరకుమార్ గర్వంగా... “అన్నా... ఈ సింగం అబద్ధం మాట్లాడుతుందే... గిదే కదా ఆ సర్కస్‌లో బఫూన్‌లా ఆడతాది.. సర్కానోడు సెప్పినట్టు సేత్తాది” అంది మరో కుక్క తన నేతతో... అవును నేను సర్కస్ సింహాన్నే... నే ఆడిందే ఆట... పాడిందే పాట... అంది సింహం ఉత్తరకుమార్ గెంతులేస్తూ... అయినా నీకిక్కడ పనేంటే.. ఇది కుక్కల రాజ్యమే అంది కుక్కల నేత గ్రామసింహం... “అమ్మతోడు అడ్డంగా నరికేస్తా... నాకడ్డుసెపితే, నేనెక్కడకైనా రావచ్చు పోవచ్చు” అంది సింహం ఉత్తరకుమార్ కామెడీ గొంతుతో... “అన్నా... మనకిలాగే ఈ సింగమూ సినిమాలు సూత్తందే అందుకే సినిమా డైలాగ్స్ సెబుతుందే” అంది మరో కుక్క తమ నేతతో.... “ఇదిగో సింగమయ్యా! ఇది సర్కస్ కంపెనీ కాదు, ఇది సింగరాయి దిబ్బ అలియాస్ కుక్కల దిబ్బ. మా జోలికొస్తే మటాష్, మటాషైపోతావ్, పైగా సింగిల్‌గా వచ్చావ్” అంది గ్రామ సింహం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Neti+Balalaku+Neeti+Kathalu+Revised**

* * *